భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

15, సెప్టెంబర్ 2026, మంగళవారం | భారత్ సమాచార్

పీసీసీ చీఫ్‌ను సన్మానించిన గుట్టయ్య గౌడ్

భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా: రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్‌ను మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నైనాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ నేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ ఘనంగా సన్మానించారు.

మహేష్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయనను గుట్టయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా గుట్టయ్య గౌడ్ మాట్లాడుతూ మహేష్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమైందన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ అనేక సమస్యల పరిష్కారంలో ఆయన కీలకంగా వ్యవహరించారని కొనియాడారు.

© 2026 Bharath Samachar